అక్రమాలకు అరచేతిలోనే చెక్

ఎన్నికల్లో అందుబాటులోకి ప్రత్యేక యాప్‌లు

అప్రమత్తమైన అధికారులు



● జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ మార్కెట్‌లో గత ప్రభుత్వం హ యాంలో గోడలపై ఏర్పాటు చేసిన ప్రచారపు రాతలు, రాజకీయ నేత ల బొమ్మలు అదేవిధంగా ప్రదర్శిస్తున్నారంటూ ఓ వ్యక్తి సీ-విజిల్ యాప్‌న కు ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు వెంటనే అక్కడి వెళ్లి సుమా రు 40 నిమిషాల్లోపు అవసరమైన చర్యలు తీసుకున్నారు.



● జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో ఓ జాతీయ పార్టీకి చెందిన నేతలు తమ అభ్యర్థికి అనుకూలంగా గోడలపై రాతలు, ప్రచార పోస్టర్లను అతికించారని ఓ వ్యక్తి సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడికి వెళ్లిన అధికారులు వాటిని తొలగించారు. ఇలా ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన యాప్‌ల ద్వారా ఓటర్లు ఫిర్యాదు చేస్తుండడం, అధికారు లు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటుండడం జరుగుతోంది.



జగిత్యాల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): లోక్ సభ ఎన్నికల సందడి రోజురోజుకూ ఎక్కువవుతోంది. ప్రస్తుతం నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం ద్వారా ఎన్నికలు మరింత పారద ర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రత్యేక యాప్‌లు, టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. వీటితో పాటు జగిత్యాలలో గల డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేసి ఓటర్లు, అభ్యర్థులు, పార్టీలకు అవసరమైన ఎన్నికల సేవల ను అధికారులు అందిస్తున్నారు. ఇందుకు 180042 57620 టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు..

ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘిస్తే సీ-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల అధికారికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల స మయంలో అభ్యర్థులు, అనుచరగణం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, అల్లర్లకు పాల్పడినా, డబ్బు, మద్యం, ఇతరత్రా కానుకలు పంపి ణీ చేసినా దీని ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో అధికారులు చర్యలు తీసుకుంటారు.

సువిధ యాప్...

ఈ యాప్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పక్షాలకు ఉపయోగపడుతుంది. సింగిల్ విండో సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రచార వాహనాలకు, మైకులు, సభలు, సమావేశాలకు తదితర పలు రకాల అనుమతులు పొందడానికి వీలుంటుంది. ఈ యాప్‌ను వినియోగించుకుని అభ్యర్థులు ఇంటి నుంచే అనుమతులు పొందవచ్చు. సంబంధిత నోడల్ అధికారి, సెక్షన్ అధికారులు సాంకేతిక అధికారులు అందుబాటులో ఉంటారు. దర ఖాస్తుదారుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చిన పత్రాలను పరిశీలించి అన్నీ సక్రమంగా ఉంటే అనుమతులు ఇస్తారు.

డౌన్ లోడ్ ఇలా...

ఇంటర్నెట్ కలిగి అండ్రాయిడ్ ఉన్న మొబైల్‌తో గూగుల్ ప్లేస్టోర్‌లో నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీ-విజిల్, సువిధ యాప్‌లను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకునేలా ఈసీ అందుబాటులోకి తెచ్చింది. వీడియోలు, ఫొటోలు చిత్రీకరించేటప్పుడు ఆటోమేటిక్‌గా వాటికి జియో ట్యాగింగ్ కూడా వస్తుంది. అధికారుల దర్యాప్తులో ఇదే కీలక సాక్ష్యంగా అవుతుంది. సమస్యను బట్టి పోలీసులు కేసు నమోదు చేస్తారు. ఫిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచుతారు.

ఓటరు సందేహాల నివృత్తికి 1950..

ఓటుకు సంబంధించిన ఏ సందేహానికైనా టోల్ ఫ్రీ నెంబరు 1950కి ఫోన్ చేయొచ్చు. ఓటరు కార్డు స్టేటస్, ఓటు నమోదు, పోస్టల్‌ఓటుకు సం బంధించిన వివరాలు, ఇతరత్రా సమాచారం ఫోన్ చేసి తెలుసుకోవచ్చును. ఓటరు కార్డు వివరాలుంటే పోలింగ్ కేంద్రం పరిధి కూడా తెలుసు కునే వీలుంటుంది. 24 గంటలు ఈ నెంబరు అందుబాటులో ఉంటుంది.

పారదర్శకత కోసం మరిన్ని..

లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మూడు యాప్‌లు ఇటీవల అందుబాటులోకి తెచ్చింది. ప్లే స్టోర్ నుంచి వీటిని దిగుమతి చేసుకోవచ్చు. హెల్ప్ లైన్ యాప్, సక్షం, నో యువర్ కాండిడేట్ తదితర యాప్‌లను ఎన్నికల సంఘం ఓటర్లకు అందుబాటులోకి తీసుకవచ్చింది.

ఓటరు జాబితాలో తప్పుల సవరణ...

ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా ఓటర్లు ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవో చూసుకోవచ్చు. తప్పుల ఫిర్యాదు, ఓటరు గుర్తింపు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది.

వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయం

వృద్ధులు, దివ్యాంగుల కోసం సక్షం ఈసీఐ అనే యాప్‌ను అందుబా టులోకి తెచ్చింది. ఇందులో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. అధికా రులు ఈ వివరాలను పరిశీ లించి, దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు వేసేందు కు రవాణా సదుపాయం కల్పిస్తారు. సహాయ కుడితో పాటు మూడు చక్రాల సైకిళ్లను అందు బాటులో ఉంచుతారు. పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాం గులకు అనుకూలంగా ఉండే విధంగా ర్యాంప్ లను సైతం ఏర్పాటు చేస్తారు.

అభ్యర్థుల సమాచారం కోసం...

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎన్నికల్లో పోటీ పడుతున్న అభ్యర్థుల వివరాలను తెలుసుకునేందుకు నో యువర్ కాండిడేట్ (కేవైసీ) అనే యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో అభ్యర్థుల వివరాలు, విద్యార్హతలు, నేర చరిత్ర, ఆస్తులు వివరాలు ఉంటాయి. ఓటర్లు ఎప్పటి కప్పుడు అభ్యర్థుల వివరాలను తెలుసుకునే వీలుంటుంది.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

షేక్ యాస్మీన్ బాషా, కలెక్టర్



ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చిన సాంకేతికతను ఓటర్లు, రాజకీయ పక్షాలు, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడానికి అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నాము. అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటాము.

నిరంతరం అప్రమత్తంగా..

హకీం, జిల్లా ఎన్నికల విభాగం తహసీల్దార్



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అధికారులు, ఉద్యోగులు సేవలు అందిస్తున్నారు. ఎన్నికల సంఘం నిర్వ హిస్తున్న యాప్ సేవలు అందించడానికి ప్రత్యేకంగా అధికారులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఎటువంటి అనుమానాన్ని అయినా నివృత్తి చేసుకోవాలి. ఎన్నికల సంఘం, ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు, ఆదేశాలు ఎప్పటికప్పుడు పాటిస్తున్నాము.

జిల్లాలో సువిధ, సీ-విజిల్, 1950 ఫిర్యాదులు, పరిష్కారాలు ..

జిల్లా వ్యాప్తంగా ఇప్పవరకు 1950 కాల్ ద్వారా 777 ఫిర్యాదులు అధి కారులకు అందాయి. ఇందులో 157 ఓటరు నమోదు, ఎపిక్ కార్డు సం బంధిత ఫిర్యాదులు కాగా 10 ఇతర సమస్యలపై కాల్స్ వచ్చాయి. ఇందుకు గానూ అధికారులు 777 ఫిర్యా దులకు స్పందించి అవసరమైన చర్యలు తీసుకున్నా రు. సీ-విజిల్ యాప్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 45 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 41 ఫిర్యాదులు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి స్థాయిలో పరిష్కరించగా, 4 ఫిర్యాదులను ఏఆర్‌వో స్థాయిలో పరిష్కరించారు. జిల్లాలో కోరుట్ల సెగ్మెంట్‌లో 26, జగిత్యాలలో 14, ధర్మపురిలో 5 ఫిర్యాదులు సీ-విజిల్ యాప్ ద్వారా అధి కారులకు అందాయి.

సుమారు 47 నుంచి 58 నిమిషాలలోపు అధికారులు స్పందించి చర్యలు తీసు కున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సు విధ యాప్ ద్వారా 54 అనుమతుల కోసం దరఖాస్తులు రాగా ఇందులో 37 అనుమతించారు. 4 దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉండగా, 7 దరఖాస్తులు పెండింగ్‌లో, 6 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి.

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25: ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి నిజామాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ గెలిచేలా పనిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలమని, కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుం దన్నారు. బీజేపీ ఎంపీ అర్వింద్ కేవలం బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు ఎంపీ అర్వింద్‌లను గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారలని పార్లమెంట్ ఎన్నికల్లో సైతం వారిక బంగపాటు తప్పదన్నారు. శ్రీరాముని పేరు మీద రాజకీయం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు ముజాహిద్, ఆనంద్‌రావు, మల్లేశం, రాజ్ కుమార్, శ్రీనివాస్, గిరి, లత, ఆరీఫ్, శ్రీనివాస్ ఉన్నారు.

రైతును రాజు చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం

రాయికల్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆడబిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, రైతును రాజు చేయాలనే ఆలోచనతో మిషన్ కాకతీయ, రైతు బీమా, రైతుబంధు, 24 గంటల విద్యుత్ అందించడమే బీఆర్ఎస్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రాయికల్ పట్టణంలో పద్మశాలి సంఘం నుంచి గాంధీ చౌక్ మీదుగా పాత బస్టాండ్ వరకు బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌ఛార్జిలు జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ లావుడ్య, సంధ్యారాణిసురేందర్ నాయక్, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ కరీంనగర్ అభ్యర్థిగా బండి నామినేషన్


కరీంనగర్‌లో నామినేషన్ వేస్తున్న బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్‌పార్లమెంట్ నియోజకవర్గానికి బీజేపీజాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్‌కుమార్ గురువారం ఎన్నికల అధికారి పమేలా సత్పతికి నామినేషన్ పత్రాలను అందించారు. బండి సంజయ్‌కుమార్ నామినేషన్ సందర్భంగా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రరజనీకాంత్‌భాయ్ పటేల్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు బీజేపీ నాయకులు గంగ్ర నళిని, కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి హెలిప్యాడ్ వద్ద బీజేపీ ఎస్సీమోర్చా జాతీయ కార్యదర్శి ఎస్‌కుమార్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడిక్రిష్ణారెడ్డి, ప్రతాపరామక్రిష్ణ ఘనస్వాగతం పలికారు. కలెక్టరేట్ వద్దకు వచ్చిన గుజరాత్ సీఎం భూపేంద్రభాయి పటేల్, కిషన్‌రెడ్డితో పాటు బండిసంజయ్ ఎన్నికల అధికారి కార్యాలయంలో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కలెక్టరేట్ నుంచి ఎస్సారార్ కళాశాల వద్దకు ర్యాలీ నిర్వహించారు.

● కదం తొక్కిన కాషాయ దళం

భగత్‌నగర్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్‌పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌నామినేషన్ సందర్భంగా కరీంనగర్‌లో కాషాయ దళం కదం తొక్కింది. నగరంలోని ఎస్సారార్ కళాశాల వద్ద ప్రారంభమైన నామినేషన్ బైక్ ర్యాలీ టవర్‌సర్కిల్‌మీదుగా గీతాభవన్ వరకు సాగింది. మండుటెండను సైతం లెక్కచేయక వేలాదిగా బీజేపీ కార్యకర్తలు తరలివచ్చారు. మూడు గంటల పాటు సాగిన ర్యాలీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడం బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.

కరీంనగర్‌లో చివరి రోజు 16 మంది నామినేషన్లు..

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25: పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. గురువారం కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో చివరి రోజు 16 మంది అభ్యర్థులు 32 నామినేషన్ల పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతికి అందజేశారు. మరో 15 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు మొత్తం 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లను దాఖలు చేశారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన, 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. మే 13న ఎన్నికలు, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఫలితాలను వెల్లడిస్తారు.

ఎంపీగా అవకాశం ఇవ్వండి..అండగా ఉంటా

పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, ఏప్రిల్ 25 : పదేళ్ల బీఆర్ఎస్ పాలన కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపానని ఈ దఫా పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా అవకాశం ఇస్తే నిరంతరం అండగా ఉంటానని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల కాలంలో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి రఘువీర్ సింగ్, ఎంపీపీ శంక రయ్య, వైస్ ఎంపీపీ సత్తయ్య, జడ్పీటీసీ జలేందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ హన్మండ్లు, మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లి స్థానానికి 63 మంది నామినేషన్లు

పెద్దపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసే నాటికి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రికార్డు స్థాయిలో 63 మంది అభ్యర్థులు 109 సెట్లలో నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజైన గురువారం చాలా మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అంతకు ముందు వేసిన వారితో పాటు కొత్తగా మరికొంత మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గడ్డం వంశీకృష్ణ, భారత రాష్ట్ర సమితి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, భారతీయ జనతా పార్టీ నుంచి గోమాసే శ్రీనివాస్‌తో పాటు సీనియర్ నాయకుడు సోగాల శ్రీనివాస్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసిన వారిలో ప్రధాన అభ్యరులు కొప్పుల ఈశ్వర్ (భారత రాష్ట్ర సమితి), గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్), గోమాసె శ్రీనివాస్ (భారతీయ జనతా పార్టీ), అక్కపాక తిరుపతి, దూడ మహిపాల్, దుర్గం రాజ్‌కుమార్ (స్వతంత్ర), కొంకటి లింగమూర్తి (బీఆర్ఎస్ రెబల్), సుమలత (అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్), కనకయ్య (సోషలిస్టు పార్టీ ఇండియా), భాగ్యలక్ష్మి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), కంది చందు (రాష్ట్రీయ మానవ పార్టీ) ఎస్ కుమార్ (బీజేపీ) డమ్మీ అభ్యర్థి ఉన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

మల్యాల, ఏప్రిల్ 25: మండలంలోని తాటిపల్లిలో గల బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యార్థులను అభినందించారు. ఈ మేరకు విద్యార్థులు గురువారం ఎమ్మెల్యేను కలువగా అభినందించి మరింత ఉన్నతంగా ఎదగాలని కోరారు. కళాశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్ అధ్యాపకులు ఉన్నారు

మెట్‌పల్లి : ఇంటర్ మీడియట్ ఫలితాల్లో పట్టణం లోని నరేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి తమ సత్తాను చాటుకు న్నారు. విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నరేంద్ర జూనియర్ కళాశాలలో సెకంట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను పారిపెల్లి వైశాలి 991మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో 470మార్కులకు గాను పారిపెల్లి హర్షిత్ 467మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్‌లు సాధించి తమ సత్తాను చాటుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి అభినందించారు. పట్టణానికి చెందిన షేక్ సాజిద్ కూతురు రుష్ద అఫీఫాను బైపీసీలో రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు సాధించడంతో మెట్‌పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ ఏ ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువలతో సన్మానించి అభినందించారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

● మొత్తం 42 నామినేషన్లు..

● చివరి రోజు నామినేషన్లు దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 25 : నిజామాబాద్ లోక్‌సభ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ల స్వీకరణ గడువు గురువారంతో ముగిసింది. చివరిరోజు 28 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. చివరిరోజు బీజేపీ అభ్యర్థిగా అర్వింద్ ధర్మపురి నాల్గవ సెట్ నామినేషన్ స మర్పించగా బీజేపీ రెబల్ అభ్యర్థిగా మీసాల శ్రీనివాస్ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా గంట చరితరావు రెండవ సెట్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విఠల్ మాలావత్ రెండవ సెట్ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా సాయి నిఖిల్ రెండవ సెట్ నామినేషన్, బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా అశోక్‌గౌడ్ అబ్బగోని రెండవ సెట్, అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎండీ మ న్సూర్ రెండు సెట్ల నామినేషన్లు, స్వతంత్ర అభ్యర్థిగా ఎండీ జమీల్ రెండు సెట్ల నామినేషన్లు, విక్రమ్‌రెడ్డి రెండు సెట్లు, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా జి.సాయి కృష్ణ మరో సెట్, స్వతంత్ర అభ్యర్థిగా కొత్తకొండ శక్తిప్రసాద్ రెండవ సెట్ నామినేషన్లు, బహుజన ముక్తిపార్టీ అభ్యర్థిగా దేవతి శ్రీనివాస్ నాల్గవ సెట్, స్వతంత్ర అభ్యర్థిగా పుప్పాల లింబాద్రి ఒకసెట్, రాష్ట్రీయ మానవ్ పార్టీ అభ్యర్థిగా బోగిరి పోశం, స్వతంత్ర అభ్యర్థిగా తూముకూరు జీవన్‌రెడ్డి రెండుసెట్లు, చెంచుల అశోక్ రెండు సెట్లు, గోపిచంద్రయ్య రెండు సెట్లు, రాపెల్లి శ్రీనివాస్ నాల్గవ సెట్, టీబీ నాయక్ రెండవ సెట్, వంతడ్పుల మహాతేజలు గురువారం నామి నేషన్లు దాఖలు చేశారు.

● మొత్తం 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లు

నామినేషన్ల ప్రక్రియ ఈనెల 18న ప్రారంభం కాగా.. గురువారం ముగిసింది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి మొత్తం 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లు దాఖలు అయ్యాయి. రాపెల్లి సత్యనారాయణ (2 సెట్లు), బూక్యానంద్ (3 సెట్లు), రాగిఅనిల్(2 సెట్లు), గోవర్ధన్ బాజిరెడ్డి(4 సెట్లు), రాపెల్లి శ్రీనివాస్(3 సెట్లు), కండెల సుమన్(4 సెట్లు), అర్వింద్ ధర్మపురి(4 సెట్లు), దేవతి శ్రీనివాస్(4 సెట్లు), ఆరె రాజేందర్(3 సెట్లు), గంట చరితరావు(2 సెట్లు), సయ్యద్ అస్గర్(2 సెట్లు), మిర్యాల్‌కర్ జయప్రకాశ్(1 సెటు), యుగంధర్ గట్ల(2 సెట్లు), పోతు అశోక్(1 సెటు), విఠల్ మాలావత్(4 సెట్లు), కాట్రాజి ప్రశాంత్(2 సెట్లు), కోటగిరి శ్రీనివాస్(2 సెట్లు), కొత్తకొండ శక్తిప్రసాద్(2 సెట్లు), టీబీనాయక్(2 సెట్లు), మొహమ్మద్ జమీల్(3 సెట్లు), అశోక్‌గౌడ్(2 సెట్లు), పోతు నవీన్(2 సెట్లు), సాయికృష్ణ మూర్తి(3 సెట్లు), పోతు నాగా ర్జున(2 సెట్లు), గోలి నగేష్(1 సెటు), ఎండీ షాహెద్‌ఖాన్(2 సెట్లు), కొండూరు గంగాధర్(1 సెటు), పానుగంటి రజితరాణి(1 సెటు), ముత్యంరఘు(2 సెట్లు), టి. జీవన్‌రెడ్డి(4 సెట్లు), చెంచుల అశోక్(2 సెట్లు), దేశబోయిన లక్ష్మినారాయణ(1 సెటు), మొగిలిరాజ్‌కుమార్(1 సెటు), పాలమూరు సాయినిఖిల్(2 సెట్లు), మహమ్మద్ మన్సూర్ అలీ(2 సెట్లు), వేముల విక్రమ్‌రెడ్డి(2 సెట్లు), పుప్పాల లింబాద్రి(2 సెట్లు), బేగరి పోశం(1 సెటు), తూటుకూరి జీవన్‌రెడ్డి(1సెటు), గోపిచంద్రయ్య(2 సెట్లు), మీసాల శ్రీనివాస్(1 సెటు), మహాతేజ(1సెటు)లు నామినేషన్లు వేశారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

● చక్కెర ఫ్యాక్టరిని తెరిపిస్తాం

● నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి


మాట్లాడుతున్న నిజామాబాద్ జీవన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25: దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభి వృద్ధి సాధ్యమవుతుందని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం బూత్ లెవల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి రైతుల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల మేలు కోసం ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని సెప్టెంబర్ 17న తెరిపిస్తామ ని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికి ఆగస్టు 15లోగ రెండు లక్షల రుణ మాఫీ చేస్తుందని తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని దీమా వ్యక్తం చేశారు. ఎంపీ అర్వింద్ పసుపు బోర్డు ఎక్కడ పెట్టాడో చెప్పాలని డిమాండ్ చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ ఎంపీగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. యామాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి ఎన్నికల ఖర్చుల కోసం జీవన్‌రెడ్డికి పది వేలు విరాళం అందజేశారు. బీఆర్ఎస్ సినియర్ నాయకులు ద్యావతి సుదర్శన్‌తో పాటు పలువులు నాయకులు కాగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావు, టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరం, సుజిత్‌రావు, వెంకట్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రచారం...

మెట్‌పల్లి : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మెట్‌పల్లి పట్టణంలో గురువారం స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఉదయం పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం ఎమ్మెల్సీ కాలి నడకతో ఇంటింటి వెళ్లి లోక్‌సభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు స్వంత ఇండ్లు మంజూరు చేయడం, రైతుల మేలు కోసం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం, రుణమాఫీ, నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెట్టి లక్ష్మణ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదిక తలుపులు చోరీ

మానకొండూర్, ఏప్రిల్ 25: మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో గల రైతు వేదిక తలుపులను పగుల కొట్టి బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. గ్రామానికి దూరంగా నిర్మించడం కాపలాదారుడు లేకపోవడం వల్ల గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని రైతులు తెలిపారు.

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

210 గ్రాముల గంజాయి స్వాధీనం

జమ్మికుంట, ఏప్రిల్ 25: జమ్మికుంట పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకుల నుంచి 210గ్రాముల గంజాయి ప్యాకెట్లను గురువారం పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. పాత గ్రేన్ మార్కెట్ సమీపంలో ఇద్దరు యువకుల కదలికలను గమనించిన ప్ర జలు పోలీస్‌లకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకు న్న పోలీస్‌లు పిట్టల మహేష్ వద్ద 100గ్రాములు, లింగాల శ్రీనివాస్ కార్తీక్ వద్ద 110గ్రాముల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేశామని పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు

- తహసీల్దార్ అనుపమ

శంకరపట్నం, ఏప్రిల్ 25: ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్స్‌కావేటర్ నిర్వాహకులను తహసీల్దార్ అనుపమ హెచ్చరించారు. మండలంలోని కొత్తగట్టు గ్రామంలో గురువారం అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు తహసీల్దార్ అనుపమ, ప్రత్యేకాధికారి, ఎంపీఈవో శ్రీవాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి మట్టి తరలిస్తే ఎక్స్‌కావేటర్‌ను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ట్రాక్టర్ డ్రైవర్లు, జేసీబీ యజమానులను హెచ్చరించారు. అనంతరం లోయకుంట కట్టకు గండి పెట్టిన రైతును పిలిచి తహసీల్దార్ అనుమప మాట్లాడారు. కట్ట గండి పుడ్చాలని ఆదేశించారు. గండి పూడ్చకుంటే జరిమానా విధిస్తామని సదరు రైతును హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సెమినార్

గణేశ్‌నగర్, ఏప్రిల్ 25: ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల కరీంనగర్‌లో టెక్నాలజీస్ ఫర్ అకౌంటింగ్ ఫైనాన్స్ అనే అంశంపై విద్యార్థులకు ఒకరోజు సెమినార్‌ని కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ హరికాంత్ ముఖ్య అతిథిగా హాజరై హజరై మాట్లాడారు. కామర్స్ విద్యార్థులు సబ్జెక్టు నాలెడ్జ్‌తో పాటు సబ్జెక్టుకు సంబంధించిన టెక్నాలజీని నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలను అందుకోవచ్చన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని చెప్పారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి రాజయ్య, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఏ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎన్నికల పరిశీలకుడు అమిత్ కటారియా

కరీంనగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకుడు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులతో ఎన్నికల నియమావళిపై సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలాసత్పతి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం అమిత్ కటారియా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు.

పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్‌శాఖ పరిశీలకుడు మనీష్ చౌదరి మాట్లాడుతూ ఎక్కడ ఏ ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందించి తగినచర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, నగదు తరలింపుతోపాటు ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్‌లోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఉదయం 11.30 నుంచి 12.30 మధ్యలో ఏవైనా ఫిర్యాదులపై ప్రజలు నేరుగా కలువవచ్చని సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీకుమార్ పాండే మాట్లాడుతూ అధికారులు అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నమోదు చేయా లని సూచించారు. అభ్యర్థుల వ్యయంపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎక్కడ నిబంధన ఉల్లంఘించినా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అమిత్ కటారియా, కలెక్టర్ పమేలాసత్పతి

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం తరపున పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, 42 మండలాలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 23.83 లక్షల జనాభా, 17.88 లక్షల ఓటర్లు ఉన్నారన్నారు. పురుషులు 8,73,952, మహిళా ఓటర్లు 9.14 లక్షలు ఉన్నారని చెప్పారు. పీడబ్ల్యూడీ ఓటర్లు 41,718 మంది, 85 సంవత్సరాలు దాటిన ఓటర్లు 13,780 మంది ఉన్నారన్నారు. వీరికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పార్లమెంట్ పరిధిలో 2,194 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. 1,484 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పోలింగ్‌కు 13,635 మంది అధికారులు, సిబ్బందిని వినియోగిస్తున్నామని చెప్పారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయని, ఇక్కడ ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ప్రత్యేక దృష్టిపెట్టామని అన్నారు. సివిజిల్ యాప్ ద్వారా 106 ఫిర్యాదులు రాగా 73 ఫిర్యాదులను పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. సువిధ కింద అనుమతుల కోసం 142 దరఖాస్తులు రాగా 102 అనుమతులు ఇచ్చామని, 15 ప్రాసెస్‌లో ఉన్నాయని చెప్పారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 36 మంది అభ్యర్థులు 62 నామినేషన్లను వేశారని అన్నారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు 7.95 కోట్ల నగదును పట్టుకున్నామని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న 23.71 లక్షల విలువగల మద్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. రెండు కిలో 342 గ్రాముల గంజాయిని పట్టుకున్నామని అన్నారు. 14 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నగదు సామగ్రి తరలించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 75శాతం పోలింగ్ నమోదైందని, ఈసారి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా కృషిచేస్తున్నామని చెప్పారు. 46వేల మంది కొత్త ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 8,552 ఈవీఎంలను సిద్ధం చేస్తున్నామని, ఎక్కడైనా ఇబ్బంది వస్తే వెంటనే వాటి స్థానంలో ఈవీఎంలను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

● పటిష్ట బందోబస్తు ఏర్పాటు: సీపీ అభిషేక్ మహంతి

పార్లమెంట్ ఎన్నికలకు పోలీసుశాఖ తరపున పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు పోలీసుశాఖ తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. నగదు, సామగ్రి తరలించకుండా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నామని అన్నారు. సమావేశంలో హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్, సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, కరీంనగర్ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఆర్డీవో కె మహేశ్వర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, హన్మకొండ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ, కాజీపేట, హుస్నాబాద్ ఏసీపీలు తిరుమల్, సతీష్, ఆర్డీవోలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

డీజే సౌండ్ సిస్టం సీజ్.. ఇద్దరిపై కేసు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25: మండలంలోని వెంకటాపూర్‌లో ఎలాంటి అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో డీజే సిస్టంను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్సై రమాకాంత్ గురువారం తెలిపారు. గ్రామంలోని యాదవ కాలనీలో రోడ్డుకు అడ్డంగా డీజే సౌండ్ సిస్టంను ఉంచి కొందరు యువకులు పాటలపై నృత్యాలు చేస్తున్నారని సమాచారంతో హెడ్ కానిస్టేబుల్ శంకర్ ఆధ్వర్యంలోని సిబ్బంది అక్కడికి చేరుకున్నారని పేర్కొన్నారు. అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టంను ఎలా పెట్టారని ప్రశ్నించిన పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని, సిరిసిల్ల పట్టణానికి చెందిన డీజే సౌండ్ సిస్టం యజమాని వంగరి సుధాకర్, ఆపరేటర్ అంకెల మహేష్‌లపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రహదారులపై రైతులు ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదని ఎస్సై రమాకాంత్ అన్నారు.

కొండగట్టులో ముమ్మరంగా పారిశుధ్య పనులు


పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది

మల్యాల, ఏప్రిల్ 25: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ముగియడంతో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఒక్క రోజు ముందు నుంచే దిగువ కొండగట్టు, కొండపైన పారిశుధ్య పనులను ప్రారంభించారు. ఉత్సవాలు బుధవారం ముగియగా గురువారం కూడా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 200మంది సిబ్బంది, దేవస్థానం సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య పనులను డీపీవోతో పాటు జిల్లాలోని పలువురు ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు నిరంతరం పర్యవేక్షించారు. గతంలో కన్న ఈసారి పారిశుధ్య పనులకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చినట్లు పలువురు పేర్కొంటున్నారు. గ్రామ ప్రత్యేకఅధికారి స్వాతి, స్థానిక పంచాయితీ కార్యదర్శి స్వప్న తదితరులు ఈసందర్భంగా తమకు సహకరించిన కలెక్టర్, డీపీవో ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నంబర్ ప్లేట్‌లేని వాహనాలు నడిపితే చర్యలు


వాహనాలను చూపిస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వరరావు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 25: నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడుపుతున్న 32 వాహనాలను పట్టుకున్న వాటిని గురువారం పరిశీలించారు. సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు తమ బండికి సంబంధించిన అన్నిరకాల పత్రాలను తమ వెంట ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్‌లను తప్పకుండా ఆర్‌టీవో నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై అంజేయులు, జనార్ధన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆరు వాహనాలు సీజ్

కొడిమ్యాల, ఏప్రిల్ 25: మండలంలోని దొంగలమర్రి పోలీస్ చెక్ వద్ద గురువారం రాత్రి కొడిమ్యాల ఎస్సై ఎస్ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నెంబరు లేని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేసిన ఆరు వాహనాలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

రాజన్న గోశాలలో మెగా వైద్య శిబిరం

- కమిషనర్ ఆదేశాల మేరకు కదిలిన అధికార యంత్రాంగం



గోశాలను పరిశీలిస్తున్న రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ మంజువాణి, కోడెలకు వ్యాక్సిన్ వేస్తున్న పశు వైద్యాధికారులు

వేములవాడ రూరల్, ఏప్రిల్ 25: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలోని కోడెల సంరక్షణకు అధికార యంత్రాంగం కదిలింది. రెండు రోజుల క్రితం రాజరాజేశ్వరస్వామి వారి సన్నిధికి వచ్చిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు గోశాలను సందర్శించారు. కోడెల సంరక్షణకు ఆలయ అధికారులు చేపట్టిన చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కోడెలపై ఆలయ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడెలకు సరైన పోషకాహారాన్ని, పచ్చిగడ్డి, పల్లిపిండి లాంటి వాటిని అందించాలని అధికారులను ఆదేశించారు. గోశాల పరిస్థితిని కమిషనర్ సీఎంవో దృష్టికి తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలో సీఎంవో ఆదేశాల మేరకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ మంజువాణి రాజన్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కృష్ణప్రసాద్‌తో కలిసి గురువారం తిప్పాపూర్‌లోని గోశాలను సందర్శించారు. ఆమె పర్యవేక్షణలో కోడెలకు వైద్యశిబిరం నిర్వహించారు. కోడెలు బలహీనంగా ఉండడానికి గల కారణాలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో వైద్య పరీక్షలు జరిపి అవసరమైన కోడెలకు వ్యాక్సినేషన్, గాలికుంటు టీకాలు వేశారు. గోశాలలో ఉన్న 1093 కోడెలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఉన్నతాధికారిణి జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొమురయ్య, పశువైద్య సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కులకు ఉపయోగించే గోవుల సంరక్షణపై అధికార యంత్రాంగంలో కదలిక రావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైర్లపై టార్పాలిన్ పడి కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

● రూ. 35 లక్షల ఆస్తి నష్టం
● సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఎస్ఈ


వైర్లపై పడ్డ టార్పాలిన్ కవర్

కథలాపూర్, ఏప్రిల్ 25: రైతులు వడ్లపై కప్పుకున్న టార్పాలిన్ గాలికి కొట్టుకు వచ్చి వైర్లపై పడడంతో బొమ్మెన సబ్ స్టేషన్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. ఈ సంఘటనలో సుమారు 35 లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని ఏఈ జమీల్‌పాషా తెలిపారు. తక్కళ్ళపల్లి శివారులో ఉన్న వరద కాలువ పక్కన ప్యాక్స్ కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్ళు సాగిస్తున్నారు. ఆప్రాంతంలో రైతులు వడ్లు ఆరబెట్టుకుంటున్నారు. ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటుండంతో ధాన్యంపై పాలథీన్ కవర్లు కప్పుకున్నారు. అయితే గురువారం ఒక్కసారిగా గాలి వీయడంతో పాలథీన్ కవర్ లేచి పక్క నే ఉన్న 11కేవీ వైర్లపై పడి చుట్టుకుంది. దీంతో సబ్‌స్టేషన్‌లో ఉన్న 5ఎంవీఏ సామర్థ్యం ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ వేడిగా మారింది. పూర్తిగా ఆయిల్‌తో పాటు వైండింగ్ కాలిపోవడం వల్ల సుమారు 35 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఈ సత్యనారాయణ బొమ్మెన చేరుకుని సబ్‌స్టేషన్‌ను పరిశీలించి మరమ్మ తుల కోసం చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు కొంత మేర ఇబ్బంది తలెత్తే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. డీఈఈ రఘుపతి, ఎంఆర్‌టీ ఏఈలు, మెట్‌పల్లి డీఈఈ తిరుపతి ఉన్నారు.


సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి



లవన్ కుమార్(ఫైల్), మంతెన గంగు(ఫైల్)

గొల్లపల్లి, ఏప్రిల్ 25: గొల్లపల్లి నల్లగుట్ట వద్ద జగిత్యాల-ధర్మారం ప్రధాన రహ దారిపై ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని అతివేగంగా వచ్చి కారు ఢీకొట్టిన దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు గురువారం మృతి చెందాడు. ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. బుగ్గారం మండలం శెకల్ల గ్రామానికి చెందిన బంక లవన్‌కుమార్ (20) అనే యువకుడు ఓ న్యూస్ ఛానల్‌లో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం పనులనిమిత్తం గొల్లపల్లి నల్లగుట్ట నుంచి జగిత్యాల వైపు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. అదే సమయంలో జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి అతివేగంగా వస్తున్న ఏపీ01 ఏపీ 4748 అనే నంబరు గల షిఫ్ట్ డిజైర్ కారు ముందు ఉన్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లవన్ కుమార్ ద్విచక్ర వాహనాన్ని అతివేగంతో ఢీకొట్టగా లవన్ కారు బోనట్ పైనుంచి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. ఈ దుర్ఘటనలో లవన్ కుమార్ తలకు బలమైన దెబ్బ తగలడంతో తీవ్రంగా గాయపడగా గమనించిన స్థానికులు వైద్య చికిత్సల నిమిత్తం 108 అంబులెన్స్‌లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యచికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. దీంతో ఉన్న ఒక్క కొడుకు తమ కళ్లెదుటే తిరిగిరాని లోకాలకు తరలివెళ్లడంతో మృతుడి తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. మృతుడి మేనమామ దావన్‌పల్లి లింగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్సై వివరించారు.

● యువకుడి నేత్రదానం..

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన బంక లవన్‌కుమార్ రెండు నేత్రాలను పుట్టెడు దుఃఖంలోను తల్లిదండ్రులు దానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ ఉన్న ఒక్కగానొక్క కొడుకు తమ కళ్లెదుటే మృతిచెంది కడుపుకోత మిగిల్చినా తను పోతూ ఇతరుల కు నేత్రదానం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపడం కొంత ఉపశమనాన్ని కలిగిస్తుందని ఈసందర్భంగా మృతుడు లవన్‌కుమార్ తండ్రి బంక వెంకటేశం బోరున విలపించారు.

● వెల్లుల్లలో వృద్ధురాలు..

మెట్‌పల్లి రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన మండలంలోని వెల్లుల్ల గ్రామానికి మంతెన గంగు(62)అనే వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం...వెల్లుల్ల గ్రామానికి చెందిన మంతెన గంగు భర్త మంతెన నర్సయ్య దిచక్ర వాహనంపై ఈనెల 22న ఆత్మకూర్ గ్రామంలోని శుభకార్యానికి వెళ్లారు. తిరిగి సాయంత్రం ఇంటికి బయలు దేరారు. ఈ క్రమంలో ఆత్మకూర్ పెద్దమ్మ ఆలయం వద్ద ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొట్టడంతో మంతెన గంగు తలకు బలమైన గాయాలు తగిలాయి. దీంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న మంతెన గంగు బుధవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు భర్త మంతెన నర్సయ్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ


పగలకొట్టి ఉన్న బీరువా తలుపులు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 25: మండలంలోని వెల్లుల్ల గ్రామంలో తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి విలువైన ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లినట్లు గురువారం పోలీసులు తెలిపారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పొంచంపల్లి లక్ష్మి భర్త గల్ఫ్‌కు వెళ్లగా తన కొడుకుతో కలిసి ఉంటుంది. బుధవారం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలోని శుభకార్యానికి తన కొడుకుతో కలిసి వెళ్లింది. తిరిగి గురువారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటివెనుక భాగంలోని తలుపులు పగటగొట్టి చొరబడినట్లు గుర్తించింది. ఇంట్లోని బీరువాలో దాచుకున్న ఐదున్నర తులాల బంగారం, 15 తులాల వెండి, రూ. 42వేల నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించింది. దీంతో గ్రామంలోని పలువురికి తెలిపి పోలీసులకు సమాచారం అందించింది. సంఘటన స్థలాన్ని పోలీసులు, క్లూస్ టీం వివరాలను సేకరించారు. పొంచంపల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 25: మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన గౌడశెట్టి సాయిలు(48)అనే వ్యక్తి గురువారం చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సాయిలు పశువుల కాపారిగా పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం సాయిలు గ్రామ శివారులోని వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి చేపలు పడుతున్న క్రమంలో విద్యుదాఘాతంతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దకు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నాటు ఎస్ఐ తెలిపారు.

కర్రలు పడి వృద్ధురాలి మృతి

మల్యాల, ఏప్రిల్ 25: ఇంట్లో సరుగుపై గల కర్రలను తీస్తుండగా ప్రమాదవశత్తూ పడడంతో ఓ వృద్ధురాలు తీవ్ర గాయాలపాలై మృతి చెందింది. ఎస్సై అబ్దుల్ రహీం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్యంపేట కు చెందిన మర్రి రాజేశ్వరి(80)అనే వృద్ధురాలు గురువారం తన ఇంట్లో గల కర్రలను తీస్తుంది. ఈ క్రమంలో కర్రలు రాజేశ్వరిపై పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలి సోదరుడు ఈశ్వరయ్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● రూ.50వేల పట్టివేత

ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు పట్టుకున్నారు. మల్యాలలో పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా సాయికృష్ణ అనే వ్యక్తి వద్ద ఎలాంటి రసీదులు లేని రూ.51,100 లభించగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై అబ్దుల్‌రహీం తెలిపారు.

కన్నుల పండువగా చంద్ర రథోత్సవం

- ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి వారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు


ప్రత్యేక అలంకరణలో సీతారామచంద్రస్వామి ఉత్సమూర్తులు


చంద్రరథంపై విహరిస్తున్న స్వామివారు

ఇల్లందకుంట, ఏప్రిల్ 25: కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి చేపట్టిన చంద్ర రథోత్సవం కన్నుల పండువగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం 5గంటలకు చంద్ర రథాన్ని జయజయ నామస్మరణాలతో, డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి రథోత్సవ కార్యక్రమం తిరుమాడ వీధుల్లో చంద్ర రథంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తులు స్వయంగా తాళ్లతో రథాన్ని లాగుతూ స్వామి వారిని దర్శించుకున్నారు. సుమారు గంట పాటు రథయాత్ర కొనసాగగా స్వామివారి ఊరేగింపుగా ఆలయానికి ఆరు గంటలకు చేరుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. సుమారు 20వేల మంది భక్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో సీఐలు కిశోర్, బొల్లం రమేశ్, ఎస్ఐలు తిరుపతి, రాజకుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


డోలు వాయిస్తున్న కళాకారులు

బీజేపీతో రాజ్యాంగానికే ప్రమాదం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

భగత్‌నగర్, ఏప్రిల్ 25: బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగానికే ప్రమాదమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని సీపీఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ఇండియా కూటమి పనిచేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో సీపీఐ భాగస్వామ్య పక్షంగా ఉన్నందున తెలంగాణలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సీపీఐ రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వచ్చి తమ మద్దతు కోరారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల కోసం సీపీఐ శ్రేణులు పని చేస్తారన్నారు. రెండోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం, హిందూముస్లిం మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తోందన్నారు. పదిసంవత్సరాలుగా దేశ సంపదను మోదీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ అహంకారం తగ్గలేదని, సీఎంగా ఉన్నప్పుడే ప్రాజెక్టులు, భూసమస్యలు, ధరణి పోర్టల్‌పై అనేక సలహాలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సీపీఐ శ్రేణులను కలుపుకొనిపోతే మంచి ఫలితం ఉంటుందన్నారు. సమావేశంలో రాజన్నసిరి సిల్ల, కరీంనగర్ జిల్లా కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, గుంటి వేణు, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

ఐఐటీ జేఈఈ మెయిన్స్‌లో 'అల్ఫోర్స్'కు ఉత్తమ ర్యాంకులు



టాపర్స్‌తో కలిసి విజయసంకేతం చూపుతున్న అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25: ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలి తాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయ స్థాయి అత్యుత్తమ ర్యాంకులను సాధించడం హర్షణీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. ఎం.హర్షిత్ 252వ ర్యాంకు, ఎ.వర్ధన్‌రావు 444, పి.మనోహర్ 466, జి.శ్రీహాస్ 503, బి.భరద్వాజ్‌నాయక్ 781, పి.చందన 1213, సత్యాఅమూల్యా 1301, సుబోద్‌చౌదరి 1367, కె.శ్రీనిధి 1562, ఎం.డి.షఫిక్ 1603, మిత్ర 1612, సిహెచ్.అనూహ్య 1632, ఏ.శివవరుణ్ 1719, ఎన్.ప్రణయ్ 1721, పి.రాహుల్ 1751, ఎం.ప్రణీత్‌రెడ్డి 1912, జె.ఉమామైత్ర 1953వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

ఎల్.అరుణ్‌కుమార్ 2353, సిహెచ్.సిద్దార్థ 2444, పి.రాఘవీరారెడ్డి 2510, కె.విశాల్‌రెడ్డి 2557, కె.రోహన్‌ప్రీత్ 2643, జె.హర్షవర్ధన్ 2908, జి.లహరి 2965వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని ఇనుమడింపజేశారని అన్నారు. 1000లోపు ఐదు ర్యాంకులు, 5వేలలోపు 34, మరియు 461 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం విశేషమని అన్నారు. ఐఐటీ అడ్వాన్స్ పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందంచే కోచింగ్ ఇస్తామని చెప్పారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు, అధ్యాపకులను అల్ఫోర్స్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో 'ట్రినిటి విద్యార్థుల అద్భుత ప్రతిభ



టాపర్స్‌తో కలిసి విజయసంకేతం చూపుతున్న ట్రినిటి ఛైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ట్రినిటి విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరించి జాతీయ స్థాయిలో ఉత్తమమైన పర్సంటైల్‌తో పాటు ర్యాంకులు సాధించారు. జె.హనికర్ అత్యుత్తమ ర్యాంకు 48, డి.గణేశ్‌రావు 485, ఎం.చిత్రాంజలి 532, ఎ.రఘుపతి 789, ఎల్.జస్వంత్ 910, సిహెచ్.శివ 1397, ఎస్.సుమంత్ 1473, బి.వర్షితరాణి 1626, ఆర్.నిఖిల్ 2279, ఎం.ధనుంజయ్ 2464, సిమెచ్.ఆశిష్‌నాయక్ 3113, ఎ.గంగాధర్ 3289, పి.శ్రీజ 4563, జె.కీర్తి 4633, డి.దేవేందర్ 4836, ఎల్.చంద్రపతి 4883, ఎం.హిమబిందు 5210, బి.అక్షిత్‌గౌడ్ 5310, బి.సందీప్ 5685, బి.వంశీకృష్ణనాయక్ 5964, వి.శ్రీతేజ 6262 ర్యాంకులను సాధించారు.

అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులు కళాశాల ఫౌండర్ ఛైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చక్కని ప్రణాళికతో, పరీక్షల్లో విద్యార్థులు చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు సరిచేస్తూ అభ్యసనం పెంచడం ద్వారా సమయపాలన నేర్పిండంతో అద్భుత ఫలితాలను సాధించారని అన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతున్నామని అన్నారు.

పని కోరిన వారికి ఉపాధి హామీలో పని కల్పించాలి

అడిషనల్ డీఆర్డీవవో మదన్‌మోహన్



పెగడపల్లిలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ వేదిక

పెగడపల్లి, ఏప్రిల్ 25 : గ్రామీణ ప్రాంతాలలో పని కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాల్సిన బాధ్యత ఉపాధిహామీ పథకం ఉద్దేశ్య మని అడిషనల్ డిఆర్‌డివో మదన్‌మోహన్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు మండలంలో రూ.4 కోట్ల 65 లక్షలతో చేపట్టిన 425 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన పనుల ప్రకారం అవకవతకలు, కూలీల చెల్లింపుల్లో తేడాలు, తదితర అంశాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్‌డివో మదన్ మోహన్ మాట్లాడుతూ కూలీలకు పనికి తగిన వేతనం అందించాలని, పని ప్రదేశంలో వసతుల కల్పనతో పాటు ఒక్క కూలీకి కూడా నష్టం జరుగకుండా చూడాలని, వందశాతం మొక్కలు నాటించడంతో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమా వేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డీవివో చిన్నయ్య, ఏడీవీవో దేవేందర్, క్యూసీ ప్రసాద్, ఎస్ఆర్‌పి సురేష్ బాబు, ఏపీవో అనీల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' విజయదుందుభి



టాపర్స్‌ను అభినందిస్తున్న శ్రీచైతన్య జూనియర్ కళాశాలల ఛైర్మన్ రమేశ్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 25: ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో అద్భుత ర్యాంకులు సాధించినట్లు శ్రీచైతన్య జూనియర్ కళాశాలల ఛైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. పింగిలి వెన్నెల 27, రాపోలు శ్రీవాణి 601, మణిదీప్‌రెడ్డి 952, ఒ.రిత్విక 986, కె.రోహిత్ 1399, బి.హారిక 4569, ఇ.సూర్యకాంత్ 10,832, మాదవి జ్యోతిర్మయి 11,592, పి.హాసిని 14,317, కె.శ్రీనిత్ 25,121, ఎం.శ్రీవిద్య 25,539, పి.వర్షిణి 33,892 ఆల్ ఇండియా ర్యాంకులను సాధించారని అభినందించారు. జేఈఈ మెయిన్స్‌కు హాజరైన వారిలో 60శాతం మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్‌కు అర్హత సాధించి శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించిందన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవుతా: పింగిలి వెన్నెల



కళాశాల షెడ్యూల్‌ను ఫాలో అవుతూ లెక్చరర్ల సలహాలతో జేఈఈ మెయిన్స్ పరీక్షలో మంచి ర్యాంకు తెచ్చుకున్నా. కాలేజీ డీన్, లెక్చరర్ల ప్రేరణతో మెయిన్స్‌లో అద్భుత ర్యాంకు రావడానికి తోడ్పడింది. మా తల్లిదండ్రుల తోడ్పాటు కూడా ఉంది. జేఈఈ అడ్వాన్స్‌లో కూడా మంచి ర్యాంకు సాధిస్తా. భవిష్యత్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అవుతా.

ఎంపీగా వినోద్‌కుమార్ గెలిపించాలి

అభ్యర్థి సతీమణి మాధవి

కొడిమ్యాల, ఏప్రిల్ 25 : కరీంనగర్ ఎంపీగా బోయినిపల్లి వినోద్‌కు మార్‌ను గెలిపించాలని కరీంనగర్ లోకసభ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ సతీమణి డా.. మాధవి కోరారు. గురువారం మండలంలోని హిమ్మతురావుపేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన బీఆర్ఎస్, ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాధవి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ ప థకాలను ప్రజలకు తెలుపుతూ ఓటు వేయమని కోరాలన్నారు. సమావేశంలో కొడిమ్యాల జడ్పీటీసీ ప్రశాంతి, ఎంపీటీసీ మహేష్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, మల్యాల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సింగిల్ విండోల ఛైర్మన్లు రాజనర్సింగరావు, రాజేందర్ పాల్గొన్నారు.

●పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో ప్రజలను కలిసి తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేసే వినోద్‌కుమార్‌కు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. మండల బీఆర్ఎస్ నాయకులు కొత్తూరి స్వామి, రాజయ్య, ఆనందం ఉన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

కథలాపూర్, ఏప్రిల్ 25 : కరీంనగర్ పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపురెడ్డి నేతృత్వంలో మండలంలోని తాండ్ర్యాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మళ్లీ గెలిపించుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా జడ్‌పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్లు వర్ధినేని నాగేశ్వర్‌రావు, గుండారపు సౌజన్యగంగాధర్ ఉన్నారు.

అభివృద్ధిని చూసి కొప్పులను గెలిపించండి

పెగడపల్లి, ఏప్రిల్ 25 : మంత్రిగా, ప్రభుత్వ విప్‌గా చేసిన అభివృద్ధిని చూసి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఆ పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి రఘువీర్ సింగ్ కోరారు. గురువారం పెగడపల్లి మండలంలోని అయిత్‌పల్లిలో కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరతూ మండల నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు ఓరుగంటి రమణారావు, గాజుల గంగాధర్, గోళి సురెందర్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, ఇరుగురాల ఆనందం, నరేందర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, విజయ్, రాజశేఖర్, లోకేష్, రహీం, సంజీవ రెడ్డి, ఆంజనేయులు, కొండయ్య పాల్గొన్నారు.

ఆలయానికి వాటర్ కూలర్ వితరణ

ధర్మపురి, ఏప్రిల్ 25: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) కరీంనగర్ డివిజన్ సౌజన్యంతో గురువారం డివిజనల్ సీనియర్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాద్‌రావు వాటర్ కూలర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రానికి వచ్చిపోయే భక్తుల సౌకర్యార్థం చల్లని మంచి నీరు అందించుట కోసం వాటర్ కూలర్ అందించినట్లు తెలిపారు. ఈ వాటర్ కూలర్ విలువ రూ 50,000 ఉంటుందని ఆయన వివరించారు.

వాటర్ కూలర్ అందించిన ఎల్ ఐసీ డివిజనల్ సీనియర్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాద్‌రావును ముఖ్య అర్చకులు సీహెచ్ రమణయ్య, అర్చకులు నంబి నరసింహమూర్తి ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ ఆయనకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎల్ఐసీ మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కే శ్రీనివాస్, ధర్మపురి బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్‌సాగర్‌రెడ్డి, ఎల్ఐసీ సిబ్బంది, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 25 : జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన నలువాల నర్సయ్య (58)అనే రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతిచెందినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు. ఎస్సై సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన నర్సయ్య జగిత్యాల రూరల్ మండలం పొలాస శివారులో గల తన కౌలుకు చేస్తున్న పొలంలో నీళ్లు ఉన్నాయో లేదో అని చూడడానికి ఉదయం వెళ్లాడు. ఈక్రమంలో పొలంలో ప్రమాదవశాత్తు తెగిన ఎల్ టీ విధ్యుత్ వైర్ షాక్ తగిలినర్సయ్య అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. మృతుడి కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ధర్మపురిలో సిద్దిపేట జిల్లా సెషన్ జడ్జి పూజలు

ధర్మపురి, ఏప్రిల్ 25: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్ జడ్జి రఘురాం కుటుంబ సమేతంగా గురువారం సందర్శించారు. వేదపండితులు, అర్చకులు, సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారందరు స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సామవేద పండితులు ముత్యాలశర్మ మంత్రో చ్ఛరణల మధ్య వారందరినీ ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వారికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి సత్కరించారు. వారి వెంట ఎస్ఐ ఉదయ్‌కుమార్, అర్చకులు నవీన్, ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల: సిద్దిపేట జిల్లా జడ్జి రఘురాం గురువారం కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించగా అధికారులు శాలువతో సత్కరించారు. ఆలయ అధికారులతో పాటు పోలీసులు ఈ కార్యక్రమంలో ఉన్నారు

చైతన్యంతోనే మలేరియా నివారణ సాధ్యం

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శ్రీధర్



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్యాధికారి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25: ప్రజల చైతన్యంతోనే మలేరియా నివారణ సాధ్యమవుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శ్రీధర్ అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని మోతె మాలవాడ అర్బన్ ఆర్యోగ కేంద్రం పాత బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించగా, జిల్లా వైద్యాధికారి హాజరై అవగహన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. వణుకు, చెమటతో కూడిన చలిజ్వరం, తల నొప్పి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల వ్యాప్తి ద్వారానే ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల సంభవిస్తాయని అప్రమత్తం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, వైద్యాధికారులు స్వాతి, సంతోష్, చైతన్య రాణి ఉన్నారు.

వెల్గటూర్: ప్రతీ ఒక్కరు దోమ కాటుకు గురి కాకుండా చూసుకోవాలని మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, ఎలోఫీవర్ వంటి వ్యాధులు ప్రభలుతాయని తెలిపారు. దోమలు వ్యాపిచకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చుట్టు పక్కల నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. కిటికీలకు జాలీలు అమర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్యాల: దోమలతో ప్రబలే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి మౌనిఖ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మల్యాలలో గురువారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మైనిఖ మాట్లాడుతూ దోమల నివారణకు దోమ తెరలు వాడాలని, ప్రతి శుక్రవారం ఇంట్లో డ్రైడే పాటించి నిలువ నీటిని తొలగించాలిని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెవో లక్ష్మీ, డీపీఎంవో దేవ్ సింగ్, సూ పర్‌వైజర్లు సునంద, రమణమ్మ పాల్గొన్నారు

కోరుట్ల : పట్టణంలోని పలు వీధుల వెంట గురువారం మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మలేరియా నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 వరకు మలేరియాను పారద్రోలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మెడికల్ అధి కారులు సమీనా తబుస్సుమ్, అనిల్, హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయ్, సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆశా, ఏఎన్ఎంలు ఉన్నారు.

కొడిమ్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పుస్కరించుకొని గురువారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలలో మండల వైద్యాధికారి పరమేశ్వరీ, సీహెచ్‌వో రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటనర్సమ్మ, అలివేలు పాల్గొన్నారు.

గొల్లపల్లి : మలేరియా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని మండల వైద్యాధికారి డా. నరేష్ పేర్కొన్నారు. గురువారం గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో గట్ల శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్లు నరేంధర్, రమేష్, శారద, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: మలేరియా వ్యాధి అరికట్టేందుకు ప్రజలను భాగస్వాములు చేయాలని అధికారులకు మలేరియా సబ్ యూనిట్ అధికారి విలాయత్ బేగ్ సూచించారు. గురువారం మలేరియా ప్రపంచ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వీధుల వెంటా వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ప్రతీ శుక్రవారం డ్రైడేను పాటించాలని పలు సూచనలు చేశారు. మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, వాణి, హెల్త్ సూపర్‌వైజర్ అచ్యుత్‌రావు, ప్రభావతి, జగన్నాథం, అశోక్, ఇన్‌చార్జి సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్ పాల్గొన్నారు.

కథలాపూర్: మలేరియా నిర్మూలన కోసం అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ దాకా ర్యాలీ చేపట్టారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వైద్యా.దికారిణి సింధూజ, సీహెచ్‌వో సుగుణ, సీహెచ్ఎన్ లూసీ, హెల్త్ సూపర్‌వైజర్ నాగభూషణం, ల్యాబ్ టెక్నీషియన్ చిన్నరాజం పాల్గొన్నారు.

ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలి

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా

పెద్దపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలని, ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలు చేసే కార్యక్రమాల నివేదికలను సకాలంలో సమర్పించాలన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పురోగతికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్క ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్ అందేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్ వివరాలు, వాటిలో ఎన్ని పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి అనే అంశంపై ప్రతి రోజూ నివేదిక అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని, ముందస్తుగా రూట్ పరిశీలించాలని, పట్టణ ప్రాంతాలలో ఇరుకు సందులలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయా అక్కడికి వాహనం వెళ్లేందుకు వీలు ఉంటుందా ముందుగానే పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఎన్నికల ఏజెంట్లకు సెల్ ఫోన్ అనుమతి ఉండదని, పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు ఓటర్లతో సంభాషించడానికి వీలులేదని, దీనిపై పోలింగ్ సిబ్బందికి తగిన సమాచారం ఆదేశాలు జారీచేయాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు. పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే దిశగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. స్టాటిక్ సర్వేలెన్సు, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలన్సు, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్ బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి చేతన, పెద్దపల్లి అదనపు కలెక్టర్లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల, మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య, హనుమా నాయక్, ఏసిపిలు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం

తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 25: ఉపాధిహామీ పథకం తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని రాష్ట్ర మహిళ రాష్ట్రకార్యదర్శి తాటిపర్తి శోభారాణి అన్నారు. గురువారం లక్ష్మీపూర్ గ్రామంలో ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా ఉపాధికూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా శోభారాణి మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, 500లకే సిలిండర్ అందించిందని తెలిపారు.

జగిత్యాలలో విస్తృత తనిఖీలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25:జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, మంచినీళ్ల బావి, బైపాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో పోలీసులు ఐదు బృందాలుగా విడిపోయి వాహనాలను తనిఖీ చేశారు. ఎలాంటి పత్రాలు లేని రూ. 1,64,500 నగదుతో పాటు అక్రమంగా తరలిస్తున్న 11 బీర్ బాటిళ్ల మద్యాన్ని పట్టుకుని సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ రఘు చందర్, సీఐ వేణుగోపాల్, ఎస్సైలు నరేష్ , మన్మధరావు ఉన్నారు.

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

● ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 25: కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని అయిలాపూర్‌లో రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండలంలోని బూత్ కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు.

బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను వివరించాలని సూచించారు. నియోజకవర్గంకు 3500 ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ప్రచారం ముమ్మరం చేయాలన్నారు. ప్రతీ బూతుకు నలుగురు ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుని పార్లమెంట్ ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రెండు లక్షల రుణమాఫీ, ధాన్యానికి 500 రూపాయల బోనస్ తప్పకుండా ఇచ్చి తీరుతామన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులకు ఎలాంటి సహకారాలు అందడం లేదని, అదేవిధంగా గల్ఫ్‌లో మృతి చెందిన వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సహాయం అందింస్తుందన్నారు.

అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, నర్సింగరావు మాట్లాడుతూ జీవన్‌రెడ్డి గెలుపుకోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రిని అనిల్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, కల్వకుంట్ల సుజిత్‌రావు, చెన్నమనేని శ్రీనివాస్ రావు, జేఎన్ వెంకట్, కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం రాజం, వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాల సేకరణ

కోరుట్ల, ఏప్రిల్ 25 : పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం సేవా సమితి సభ్యులు గురువారం విరాళాలు సేకరించారు. ఆలయ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి జుంబర్తి రమేశ్ ఆధ్వర్యంలో ఓ గుప్త దాత ద్వారా రు. 5.55 లక్షలు సేకరించినట్టు చెప్పారు. ఈ విరాళాలలో నూతన రక్షణ గోడ, సిబ్బంది, స్వాములకు వసతి గృహాలు నిర్మించనున్నట్టు సమితి సభ్యులు తెలిపారు.

'బండి' నామినేషన్‌కు తరలిన బీజేపీ శ్రేణులు

కథలాపూర్, ఏప్రిల్ 25: కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తున్న బండి సంజయ్‌కుమార్ గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా కథలాపూర్ నుంచి బీజేపీ శ్రేణులు తరలి వెళ్లారు. తక్కళ్ళపల్లి, సిరికొండ, ఇప్పపల్లి, తుర్తి సహా పలు గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు కార్లలో తరలి వెళ్ళారు. నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పనులే బండిని గెలిపిస్తాయని నినాదాలు చేస్తూ వెళ్ళారు. బూత్‌స్థాయి, మండల నాయకులు ఉన్నారు.

కరీంనగర్ పార్లమెంట్

కాంగ్రెస్ ఇన్‌చార్జిగా గంగాధర్

కథలాపూర్, ఏప్రిల్ 25 : కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ తరపును ఫిషర్‌మెన్ విభాగం నుంచి మండలంలోని కలికోటకు చెందిన కల్లెడ గంగాధర్‌ను నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేంధర్‌రావు గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం

రాయికల్, ఏప్రిల్ 25: మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన కొంతం లావణ్య(34) ఇటీవల అనారోగ్యంతో మరణించింది. లావణ్య ఉపాధి హామీ పనులు చేసుకుంటూ జీవిస్తుండగా విషయం తెలు సుకున్న తోటి కూలీలు తలా కొంత పోగుచేసి పని ప్రదేశం వద్ద లావణ్య భర్త రాములుకు రూ.7500 ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలికి కూతురు, కుమా రుడు ఉన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్‌లు పాల్గొన్నారు.

యాదవ సంఘం కార్యవర్గం

రాయికల్, ఏప్రిల్ 25: రాయికల్ పట్టణ శ్రీ మల్లన్న యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా జక్కుల స్వామి, ఉపాధ్యక్షుడిగా లక్కం మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు శుభాకాంక్షలు తెలిపారు.